
# దేవుడు గొప్పవాడు

డి. కామేశ్వరి



లోకనాథానికి మంచి పేరుంది.

తాత ముత్తాతలు వదలి వెళ్లిన ఆస్థి అతనికి చాలా వుంది.

ఉన్న వూళ్లో రెండంతస్థుల మేడ వుంది...

ఆ మేడ కాపలాకి మీసాలున్న ఘూర్ఖా లేకపోయినా - ఓ అందమైన బొమ్మకుక్క వుంది....

ఆ కుక్కకి 'రాజా' అనే పేరుంది....

అప్పుడప్పుడు లోకనాథంతోపాటు, ఆకుక్క కూడా ఎక్కటానికి అంబాసిడరు కారూ వుంది

ఆ చిన్న కారుతో బాటు—పెద్ద బస్సులు తిరగటానికి - రాష్ట్రంలో ఓ బస్సు రూటుంది.

ఇన్నింటి[illegible]తోపాటూ లోకనాథానికి అందమైన భార్య [illegible] కూడా వుంది....

కానీ లోకనాథానికి నవనీతమే [illegible]ంగా కనిపిస్తుంది....

నవనీతానికి లోకనాథం దగ్గరున్న డబ్బు కనిపిస్తుంది....

అలివేలునీ, నవనీతాన్నీ పక్క పక్కనే నిలబెట్టి-ఎవరందంగా వున్నారో చెప్పుకొమ్మంటే-చటుక్కున చెప్పటం కష్టమే ఎవరికైనా.

ఇద్దరిదీ అందమే.... ఇద్దరిదీ ఆకర్షణే....ఎవరి అందం వారిది!

అలివేలు కళ్ళు ఇంద్ర నీలాలు.... ఆ కళ్లలోకి చూస్తూ అన్నం నీళ్లూ నిద్రా మరచిపోయి బ్రతికేయచ్చు....! కానీ సొంత పెళ్లాంలో అందం ఆకర్షణలకంటే అణకువా, అమాయకత్వం వుండాలంటాడు లోకనాథం....

నవనీతం నవ్వితే - బుగ్గలు రెండూ సొట్టలు పడి - అందమైన సెలయేటిలోని వల్చని సుడిగుండాల్ని గుర్తుకు తెస్తాయి.

అలివేలుకి, వాళ్ల అమ్మా నాన్నా ఇచ్చిన ఆస్థి ఏభై వేలుంది.... దానికి తోడు భర్త మీద వల్లమాలిన అనురాగముంది!

లోకనాథానికి మాత్రం నవనీతంపై చచ్చేటంత ప్రేమ వుంది! కాబట్టే నవనీతానికి టౌన్లో డాబా కట్టించాడు.... 'వారానికి మూడు రోజులు ఆ డాబాలోనే వుంటా'నని పబ్లిగ్గా చెప్పుకుంటాడు.

నిజానికి ఆ మూడు రోజులు - నవనీతం కౌగిట్లోనే వుంటాడని ప్రైవేటుగా చెప్పుకుంటారు తక్కినవాళ్లు....

అయినా లోకనాథాన్ని ప్రత్యక్షంగా విమర్శించటానికి ఎవరికీ సత్తాలేదు.... అలా విమర్శలకు గురయ్యేలా ప్రవర్తించే మనస్తత్వమూ కాదు లోకనాథానిది....! అన్నీ పకడ్బందీగా చేస్తాడు....

చాలా మందికి మాట సాయం చేస్తాడు.

కొంత మందికి వడ్డీమీద డబ్బు సాయం చేస్తాడు.

అన్నింటినీ మించి - అన్ని రకాల పూజలూ, పునస్కారాలూ చేస్తాడు లోకనాథం....

శ్రీరామనవమి వచ్చిందంటే - వూళ్లో పదిరోజులు పందిరి వేయించి ఉత్సవాలు చేయిస్తాడు. అందుకోసం చందాలు బాగానే వసూలవుతాయి.... అమ్మవారి జాతర, గోకులాష్టమి, గణపతి నవరాత్రులూ అన్నిటి మధ్యా లోకనాథం కనిపిస్తాడు.

గుళ్లో పూజారి, బళ్లోపంతులూ, ఊళ్లోజనం-ఒకరేమిటి-అందరూ, లోకనాథం కనిపించగానే-చేతులెత్తి దణ్ణమైనా పెట్టాలి - తలవంచుకుని తప్పుకోనైనా తప్పుకోవాలి!

"అయ్యా! తమరు నాకీ సహాయం చెయ్యాలి! తప్పదు!" అంటూ లోకనాథాన్ని ఎవరు చేరుకున్నా-

"నేను చేసేదేమిటోయ్? అంతా ఆ దేవుడే చేస్తాడు.... దేవుడు గొప్పవాడు తెలుసా?"-అంటూ ముందుగా ఆ వ్యక్తిని చిరునవ్వుతో ఆశీర్వదిస్తాడు.

ఆ తరువాత ఎలాంటి సహాయం తాను చేయాలో తెలుసుకుంటాడు.

దేనికీ కాదనడు.

'ఔ'ననటానికి ఎంత ఖర్చవుతుందో మాత్రం చెప్తాడు....

మునలయ్యకీ ఆ మాటే చెప్పాడు!!

మునలయ్య ఆ వూరి మూడు రోడ్ల మొగల్లో-గాంధీబొమ్మ దగ్గర-తాటాకు గొడుగు క్రింద కూర్చొని తోలు చెప్పులు కుడుతూంటాడు.... శనివారం సంతలో తానుకుట్టిన చెప్పులు అమ్ముకుంటూంటాడు.

ఓ శనివారం-

సంతలో వ్యాపారం పూర్తిచేసుకుని - చీకటి పడుతున్న వేళకు లోకనాథం మేడ ముందుకి వచ్చి నిలబడ్డాడు మునలయ్య....లోపల గులాబీ తోట మధ్యలో - ఈజీ ఛైర్‌లో కూర్చున్న లోకనాథం కుడిచేత్తో సిగరెట్టు కాలుస్తూ - ఒళ్లో కూర్చున్న బొమ్మకుక్కకి - ఎడం చేత్తో యాంప్రో బిస్కట్లు తినిపిస్తున్నాడు.

తాను వచ్చిన పని సగం పూర్తయినంత సంబరంతో - తోటలోకి వెళ్ళి - లోకనాథానికి వినమ్రుడై నమస్కరించి చేతులు కట్టుకుని నిలబడ్డాడు.

"నేను మునలయ్యనండి! మనూళ్లో అక్కడ మొగదగ్గర చెప్పులు కుడుతూంటానండి!"-పరిచయం చేసుకున్నాడు.

"ఓహో....! అలాగా?" - మునలయ్యను ఎన్నిసార్లో ఆ జంక్షన్‌లో లోగడ చూసివున్నా-అప్పుడే చూసినట్లు అన్నాడు లోకనాథం....

**ఆపదలో వున్నప్పుడు చాలా మందికి గుర్తుకొచ్చేది దేవుడే! అలాగే-ఆపద తీరినప్పుడూ కొంతమందికి గుర్తుకొచ్చేది దేవుడే! కొడుక్కి ఉద్యోగం వచ్చిన సంబరంలో దేవుడి దగ్గరకు బయల్దేరాడు లోకనాథం...**

"వ్యాపారం బాగుందా?"- సగం కాలిన సి
రెట్టును దూరంగా విసిరేస్తూ అడిగాడు.

"మీ దయవల్ల ఫరవాలేదండి!" - చేతు
నలుపుకుంటూ అన్నాడు ముసలయ్య.

"నాదయేమిటోయ్? భలేవాడివే!....ఆ దేవు
దయ!....దేవుడు గొప్పవాడు!....అందర్నీ సమ



గానే చూస్తాడు"—

లోకనాధం మాటలు వింటూంటే - చె క్రో
అమృతంపోస్తున్నట్లు అనిపించింది ముసలం కి.
తానుకూడా లోకనాధంతో సమానమే నన త
అనుభూతి - అతని మనసులో క్షణంసేపు తీ గా
మెదిలి మాయమైంది.

"ఏమో బాబూ!.... నిజంగా దేవుడునా తో
లేడో తెలీదుకానీ— తమరే మాకు దేవుడు టి
వారు.... అందుకే ఈసాయం చేయమని అ గా
లని వచ్చాను—" మళ్ళీ చేతులు జోడిం డు
ముసలయ్య.

"నాకు చేతనయిన సాయం నేనెప్పుడూ చేస్తాను. ఆ పైన ఆ గొప్పవాడి దయవుండాలి-" నవ్వుతూ అన్నాడు లోకనాధం.

"మీరు తల్చుకోవాలేకానీ— తమవల్ల కాని పని ఏముంటుంది బాబూ ?"— ముసలయ్య మాటలకు- లోకనాధంకళ్ళల్లో గర్వం తొణికిస లాడింది. మునివేళ్ళతో మీసాలు సవరించు కున్నాడు.

మళ్ళీ చెప్పటం ప్రారంభించాడు ముసలయ్య.

"మా కుర్రాడు ఈ మధ్య టైపు పరీక్ష ప్యాసయ్యాడు బాబూ! పట్నంలోని మందుల కంపెనీలో ఉద్యోగం ఖాళీగా వుందట.... తమరు ఎలాగైనా ఆ ఉద్యోగం మా పిల్లాడికి వచ్చేలా చూడాలి! మీ ఋణం వుంచుకోను. నా చర్మంవలిచి తమకు చెప్పులు కుట్టిస్తాను!"- వంగి, లోకనాధం కాళ్ళకు మొక్కుతూ అన్నాడు.

అసహనంగానే వారించాడు లోకనాధం.

"అలాగే! రేపో ఎల్లుండో ఎలాగూ నేను పట్నం వెళ్ళవలసిన పనివుంది.... అప్పుడు చూస్తాన్లే! '- అన్నాడు.

"తమరు ఆ మాటంటే అంతేచాలు బాబూ!"-

తన కొడుక్కి ఉద్యోగం వచ్చేసినంత స
రంతో శలవు తీసుకున్నాడు మునలయ్య.

ఆ మర్నాడే లోకనాథం పట్నం వెళ్ళి
క్కాడు....

పట్నంలోని మందుల కంపెనీలో లోకనా
మాట పనిచేసింది.

ఆ మాటకంటే ముందు- మునలయ్య ఇవి
ఘూట పనిచేసింది.

మొత్తానికి ఉద్యోగం వచ్చింది....

కానీ వచ్చిన ఉద్యోగం మునలయ్య కొడ
మురళీకి రాలేదు.... నవనీతం కొడుకు నా
యణకి వచ్చింది....

అలా రావటానికి వెనకాల చాలా చ
వుంది.

ఆ రోజున....

లోకనాథం దగ్గర శలవు తీసుకుని
పోయిన మునలయ్య ప్రతి రెండు రోజుల
సారీ, లోకనాథం ఇంటికి వస్తూనే వున్నాడు
'అయ్యగారొచ్చారా?' అని ఆతృతగా
తీస్తూనేవున్నాడు.

కానీ....

పట్నంవెళ్ళిన లోకనాథం పదోరోజున
తిరిగి రాలేదు.

తిరిగివచ్చిన లోకనాథం దగ్గరకు పరు
కొని వచ్చాడు మునలయ్య....

"పనయిందాబాబూ?"అని ఆశగా అడిగా

"పని కావాలంటే పదివందలు కావా
ఖచ్చితంగా చెబుతున్నారు, అవతలివాళ్లు"
చావు కబురు చల్లగా చెప్పాడు లోకనాథం.

"పదివందలే!?" మునలయ్య నిరుత్సా
పడిపోయాడు. నీరు కారిపోయాడు.

'ఇప్పుడెలా మరి?'—తనలో తనే
కుంటూ నిట్టూర్చాడు.

అప్పుడేంచేయాలో అదికూడా లోకనాథ
చెప్పాడు.

జోళ్ళషాపు పెట్టుకోడానికి -బ్యాంకుల

వెయ్యిరూపాయలు తీసుకోమన్నాడు....ఆవెయ్యీ
తనచేతిలో వెయ్యమన్నాడు.

అలా అన్న ఆరోరోజుకల్లా అంతపనీచేశాడు
మునలయ్య....

తనకొడుక్కి పని దొరికితే అంతేచాలు
ననుకున్నాడు.

లోకనాథంకూడా సరిగ్గా అలాగే అను
కున్నాడు.

"తన కొడుక్కి పని దొరికితే అంతేచాలు!"-

అత్త కూతురయిన అలివేలు-తనకింతవరకూ
ఓ కొడుకుని కని ఇవ్వకపోయినా-నవనీతాని
కున్న కొడుకు నారాయణనే, తన కొడుకుగా
చూసుకుని మురిసిపోవటం నేర్చుకున్నాడు
లోకనాథం....వాడినోట 'నాన్నా' అనే పిలుపు
విన్నప్పుడు-తలపుల్లో వెన్నెల్లుకురిసి మైమరచి
పోతాడు....

కానీ—

నారాయణ చదువులో వెనకపడ్డాడు....

సరదాల్లో ముందుకొస్తున్నాడు....

వాడిని ముందు ఓ దారిలో పెడితేనే కానీ
కుదరదని లోకనాథం తనదగ్గరకు వచ్చినప్పు
డల్లా-నవనీతం చెబుతూనేవుంది....

సమయంకోసం లోకనాథం ఎదురుచూస్తూనే
వున్నాడు.

ఇప్పుడు సమయమూ, సందర్భమూ కట్ట
కట్టుకుని మరీ కలసివచ్చాయి.—


మునలయ్య తెచ్చిన నోట్లకట్టలో సగంపెట్టి-
మందుల కంపెనీలో టైపిస్టు వుద్యోగాన్ని
నారాయణకు కొనిపెట్టాడు....

మురళీకి రావలసిన ఉద్యోగం నారాయణకి
వచ్చింది....

సొమ్ము ఒకరిదయింది! సోకు ఇంకొకరిద
యింది!

అదీ చరిత్ర!

తన కొడుక్కి ఉద్యోగం ఎందుకు రాలేదో



నాన్నొస్తున్నాడు

"అమ్మా....నాన్న వస్తున్నాడేమిటే?"
అనుమానంగా అడిగింది సరళ.

"అదేమిటి నీకెలాతెల్సు?"ఆశ్చర్యంగా
ఎదురుప్రశ్న వేసింది సుబ్బాయమ్మ.

"ఆహా! ఏంలేదు. నువ్వు వీధి గుమ్మం
తలుపు దఢేల్న వేస్తేనూ!" అంది సరళ
మామూలుగా,

-పి. గణేష్‌బాబు (వీరవాసరం)

అర్థం కాకపోయినా రాలేదని లోకనాథం చెప్పి
నప్పుడు—

మునలయ్య మనసులోనే బావురుమన్నాడు...

లోకనాథం ధైర్యం చెప్పాడు.

"ఉన్న ఒక్క ఉద్యోగానికి ఎంతో కాంపి
టీషన్ వచ్చింది. ఇద్దరు ఎమ్మెల్యేలు-ముగ్గురు
మినిష్టర్లూ-వాళ్ళవాళ్ళ తాలూకు కుర్రాళ్ళను
ఆ పోస్టులో వేయించాలని ఎవరికి వారే-హోరా
హోరీ ప్రయత్నాలు చేశారట....అందుకే వచ్చే
స్తున్నానని ఊరించిన వుద్యోగం హుష్‌కాకి
అయిపోయిందట!

అదీ లోకనాథం కల్పించిన కట్టుకథ....

మునలయ్యకి వినిపించిన అసలు కథ....

వెయ్యి రూపాయలు పోసి కొనుక్కున్న విలు
వైన వ్యథ....

అది తలచుకుంటేనే మునలయ్యకి-ముళ్ళు
పొడుస్తున్నట్లనిపించింది.


"అధైర్యపడి ప్రయోజనంలేదు. రెండు
మూడు నెలల్లో ఇలాంటిదే ఇంకో పోస్టు ఖాళీ
అవుతుందట ఆ కంపెనీలో!.... ఎలాగా గడ్డి
తిన్నారు కనుక అది నీ కొడుక్కే ఇస్తారు"—
అదీ లోకనాథం మునలయ్యకి చెప్పిన ధైర్యం...

విరక్తిగా నవ్వుకున్నాడు మునలయ్య.

"ఏమో బాబూ!.... ఇకనుంచీ నేను ఏ గడ్డి
తినాలో అర్థం కావటం లేదు...." అని తనలో
తానే అనుకుంటున్నట్టుగా అన్నాడు.

"మరీ అంత దిగులు పడితే ఎలా ?....కష్టం
వచ్చినప్పుడే నిలబడగలగాలి! అన్నింటికీ ఆ
గొప్పవాడే వున్నాడు....నమ్ముకున్న వాళ్ళను
నాశనం చేస్తాడా? మానవ ప్రయత్నానికి సాయం
ఆ గొప్పవాడి చల్లని చూపు కూడా కావాలి
మరి!"— ఓదార్పుగా అన్నాడు లోకనాథం ....

"నిజమే! దేవుడు చల్లగా చూడాలి!"—
తనలోతనే అనుకుంటూ వెనుతిరిగాడు మున
లయ్య....





పి.టి.వో.

ఆ క్లాసులో పిల్లల జనరల్ నాలెడ్జి పరీక్షిస్తున్నారు మాస్టారు.

"ఒరేయ్ శంకూ! పేజీ అంతా రాసేశాక కింద పి.టి.ఓ అని రాస్తారు. దాని అర్థ మేమిట్రా?" అనడిగారు.

"పట్టావో" అన్నాడు శంకు లేచి తడుముకోకుండా.

మాస్టారి మొహం కొశ్చన్ మార్క్ అయిపోయింది.

-ఎం.ఏ. సత్తార్ (నాగార్జునసాగర్)

అపదల్లో వున్నప్పుడు చాలామందికి గుర్తుకొచ్చేది దేవుడే!

అలాగే-అపద తీరినప్పుడూ-కొంతమందికి గుర్తుకొచ్చేదీ దేవుడే!

కొడుక్కి ఉద్యోగం వచ్చిన సంబరంలో—ఏడుకొండలవాడిని దర్శించుకోవటానికి లోకనాధం బయల్దేరాడు....

కొడుక్కి ఉద్యోగం రాలేదనే బెంగతో—ముసలయ్య బయల్దేరాడు....

అయిదువందలూ ఖర్చుపెట్టి లోకనాధం, దేవుడి కళ్యాణం ఘనంగా చేయించాడు....

పొద్దున్న అయిదు గంటలనుంచీ క్యూలో నిలబడినా, దేవుడి దర్శనం లభించని ముసలయ్యకి-పట్టు పీతాంబరాలు కట్టుకుని నవనీత సమేతుడై అలయంలోపలకు వెడుతున్న లోకనాధం కనిపించినప్పుడు—

'ఈ 'క్యూ'లో నిలబడి, నిలబడి నాకాళ్ళు లాగేస్తున్నాయి....నన్నూ మీతో లోపలకు తీసుకెళ్ళండిబాబూ – పుణ్యంవుంటుంది'—అని అడగాలనిపించింది....

అందుకు అర్థంకాని అభిమానమో-తారతమ్యమో అడ్డుగా నిలచింది....

కానీ-దేవుడి కళ్యాణం కోసం-లోకనాధం దర్జాగా ఖర్చుపెడుతున్న అయిదువందలూ-తానిచ్చిన వెయ్యిరూపాయల్లోవేనన్న నిజం ముసలయ్యకి తెలిసుంటే ఏం జరిగేదోమరి?—

అయినా జరగాల్సింది జరక్కమానదు....

జరగరానిది ఏదైనా జరిగినప్పుడే-దేవుడున్నాడనిపిస్తుంది. ఆ దేవుడు గొప్పవాడని ఒప్పిస్తుంది....

ఏడుకొండలవాడిని దర్శించుకుని-మూడో నాటికి ఇంటికి చేరుకున్న ముసలయ్య-తన జీవితంలో మొట్టమొదటిసారి మనస్ఫూర్తిగా అనుకున్నాడు-'దేవుడు గొప్పవాడ'ని....

యాత్ర పూర్తి చేసుకుని, నవనీతాన్ని మళ్ పట్నంలో వదిలిపెట్టి ఇరవై రోజుల తర్వాత-నెమ్మదిగా తన వూరు చేరుకున్న లోకనాధం మాత్రం పైకి అనకపోయినా-మనసులోనే మరో

సా అనుకున్నాడు 'దేవుడు నిజంగానే గొప్ప వా'ని!

ద్దరూ అలా అనుకోవటానికి వెనకాల ఎ ంటి చరిత్రా లేదు....

కరిది తీయనికల....మరొకరికి చేదునిజం..! అంతే!....

ఆ రెండింటికీ వారధిలాంటిది ఓ వుత్తరం....

ఆ వుత్తరం రాసింది అలివేలు!....

'........నేను సుఖపడతాననే గంపెడాశతో-న మీకిచ్చి చేశారు మావాళ్ళు....నా శరీరా దొరికే సుఖంలో వందోవంతు సుఖమైనా మనసుకి దొరుకుతుందేమోననే ఆశతోటే పదిహేనేళ్లూ మీతో కాపురం చేశాను....! సుఖాన్ని మీరు నాకు పంచి ఇవ్వకపోగా—రో స్త్రీతో మీరు సంబంధాన్ని పెంచు న్నారు....అయినా భరించాను!....రోజుల తర ఆమెతో గడుపుతున్నా భరించాను....కానీ ప భరించలేనిది ఒక్కటే! ఇకనాకు తల్లి య్యే అవకాశం లేదనే తలంపు కలిగితే అది ప భరించలేకపోతున్నాను.

........ఈమధ్య ఒకటి రెండు సార్లు మీ సం ముసలయ్య మనింటికి వచ్చినప్పుడు-టు తన కొడుకును తీసుకొచ్చాడు. నాకు డుకులేడు....వాడికి తల్లిలేదు....! మేడమీద ంచి వాడివైపు చూసినప్పుడు-వాడి కళ్ళల్లో కర్షణ కనిపించింది. ఆ ఆకర్షణే మాతృ హృదయపు పురివిప్పింది. లేత వయసులో, వాడ్ని ఏదైనా పనిలో ట్టాలని ముసలయ్య తాపత్రయం....నిజమే!.. కపోతే, రేపో మాపో, తాను రాలిపోతే తన డుకు రెక్కలు తెగిన పక్షిలా తల్లడిల్లి తాడు....ఆ దురవస్థ తన కొడుక్కి రాకూడ ని ముసలయ్య ఆరాటం....!

....అందుకే ముసలయ్య దగ్గరకు వెళ్ళాను. లోకనాధంగారి భార్యగా కాదు.... ఈ లోకంలో ల్లల ప్రేమకి నోచుకోని ఒక అభాగ్యురాలిగా వెళ్ళాను.... 'ఇక నుంచీ మురళీ నా కొడుక'ని గర్వంగా చెప్పాను.... 'ఇక చాలనే దాకా వాడ్ని చదివించి- వాడికి వాడేసాటి అనిపించుకునేలా చేస్తా'నని మాట ఇచ్చాను. ముసలయ్య మాట రాక నిలబడిపోతే నా కళ్ళు నాకు తెలియకుండానే నన్ను తడిపేశాయి....

....ముసలయ్య ఒప్పుకున్నాడు.... తన కొడుకు ఎక్కడున్నా వృద్ధిలోకి వస్తే అదే పదివేలన్నాడు. మాలవాడి కొడుకైనా మాణిక్యం లాంటివాడని లోకం అనుకుంటే తాను పొంగిపోతానన్నాడు.

....అందుకే. ముసలయ్య కొడుకు- కాదు- మురళీ ఇహనుంచీ నా కొడుకు—! వాడ్ని తీసుకుని నేను చాలా దూరం వెళ్ళిపోతున్నాను. మీనుంచి దొరకని మానసిక శాంతి వాడినుంచైనా దొరుకుతుందనే నా ఆశను దేవుడు తప్పక తీరుస్తాడు.... మీరన్నట్టు ఆ దేవుడు గొప్పవాడు...."

అదీ వుత్తరం....

ఇంటికి రాగానే అలివేలుకు బదులుగా కనిపించిన వుత్తరం.... లోకనాథం కృంగిపోయాడు.

ఉన్నవాడు వున్నపళంగా- హుటాహుటిని-ముసలయ్య దగ్గరకు పరుగెత్తుకెళ్ళాడు....

పరుగెత్తుకొస్తున్న లోకనాధాన్ని చూసి ముసలయ్య ఎదురెళ్ళాడు....

"ఇంక నా కొడుక్కి ఉద్యోగం అఖ్ఖర్లేదు బాబూ!.... ఎవరో మా తల్లి— నా కొడుక్కి తల్లినవుతానంది!.... నా కళ్ళ ముందు నుంచి తీసుకెళ్ళిపోయినా- తన కళ్ళల్లో పెట్టుకుని పెంచుకుంటానంది.... ఆ, మాతల్లిని దేవుడే పంపించాడు బాబూ!.... మీరన్నట్టు ఆ దేవుడు చాలా గొప్పవాడు!"— కళ్ళల్లో ఆనంద భాష్పాలు నిండిపోతూంటే ముసలయ్య ఆనందాతిరేకంతో అన్నాడు....

"నిజమే.... దేవుడు నిజంగానే గొప్పవాడు ముసలయ్యా!"— అస్పష్టంగా గొణుక్కుంటూ పిచ్చివాడిలా ముందుకువెళ్ళిపోయాడు లోకనాధం!....

❋

